రాములమ్మ మృతి కళాకారులకు తీరని లోటు

మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య


మృతదేహానికి నివాళులర్పిస్తున్న రాజయ్య

లింగాలఘనపురం, సెప్టెంబర్ 16 : జానపద కళాకారిణి బండి రాములమ్మ మృతి కళా రంగానికి తీరని లోటని స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. మండలంలోని నెల్లుట్లకు చెందిన రాములమ్మ ఆదివారం మృతిచెందారు. సోమవారం ఆమె మృతదేహాన్ని రాజయ్య సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాలు, కోలాటలు వేర్వేరు కళారూపాలైనా వాటిని జతచేసి తన నైపుణ్యంతో ప్రదర్శనలిచ్చారని వివరించారు. మాణిక్యపురంలో 500 మందికి శిక్షణ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గండి యాదగిరి, ఉడుగుల భాగ్య లక్ష్మి, రాహుల్, శ్రీహరి, లింగమూర్తి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి, ఒగ్గు రవి, గట్టగల్ల సంజీవ, ఒగ్గు ధర్మయ్య, బండి పర్వతాలు, బండి శ్రీనివాస్, బండి శ్రీశైలం, కడకంచి పాపయ్య, కడకంచి మల్లేశం, గొరిగె మల్లేశం మృతురాలి కుటుంబాన్ని వేర్వేరుగా పరామర్శించారు.

నేడు జనగామలో సీపీఎం బహిరంగ సభ

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 16 : జిల్లా కేంద్రంలోని ధర్మ కొండల్‌రెడ్డి ప్రాంగణంలో (జిల్లా ఆసుపత్రి ఎదురుగా) మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవ ముగింపు వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించే బహిరంగ సభకు ముఖ్య అతిథిగా సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు, ఎంపీ అమ్రారాం హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో సీపీఎం, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ బంగ్లా నుంచి కొండల్‌రెడ్డి ప్రాంగణం వరకు ర్యాలీ చేపట్టనున్నట్లు జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి ప్రజలు తరలిరావాలని ఆయన కోరారు.

విజయ డెయిరీ జిల్లా అధ్యక్షుడు ధర్మారెడ్డికి సన్మానం

ధర్మారెడ్డిని సన్మానిస్తున్న పాలకేంద్రం కార్యవర్గం

దేవరుప్పుల, సెప్టెంబర్ 16: విజయ డెయిరీ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కాసారపు ధర్మారెడ్డిని మండలంలోని సీతారాంపురం పాల ఉత్పత్తిదారుల సంఘం సోమవారం ఘనంగా సన్మానించింది. ఉప్పల సురేశ్‌బాబు ఆధ్వర్యంలో గ్రామ అధ్యక్షుడు బాషిపాక కొండయ్య, డైరెక్టర్ దాడెం యాకన్న, బస్వ సోమయ్య, ఒరికెల రతన్ తదితరులు ధర్మారెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డిగూడెం పాల కేంద్రం అధ్యక్షుడు మహ్మద్ రసూల్, గుడికుండ్ల భాస్కర్, మైసారావు పాల్గొన్నారు

జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాస్‌రావు

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 16 : జన విజ్ఞాన వేదిక (జేవీవీ) రాష్ట్ర కార్యదర్శిగా జిల్లాకు చెందిన ఆకుల శ్రీనివాస్‌రావు ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌లో ఈ నెల 14, 15 తేదీల్లో జరిగిన మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శిగా తనను ఎన్నుకున్నారని ఆయన పేర్కొన్నారు. శాస్త్ర, విజ్ఞాన ప్రచార ఉద్యమంలో చేస్తున్న కృషికి లభించిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. శ్రీనివాస్‌రావు ఎన్నికపై జేవీవీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రవీం దర్, ఉమాదేవి, నాయకులు మర్రెడ్డి, చంద్రశేఖర్ రావు, కనకయ్య, లక్ష్మణ్ జీ, బాల రాజు, సత్యప్రకాశ్, శ్రీని వా స్, సత్తయ్య, శ్రీహరి, నర్సింహారా వు, శ్రీని వాసాచారి హర్షం వ్యక్తం చేశారు.

IN THE COURT OF THE HON'BLE ADDL JUNIOR CIVIL JUDGE AT: JANGAON

O.S.No. 298 OF 2024

Between:
Shakampally Narsimha Reddy ...Plaintiff
AND
T. Narsaiah & Others ...Defendants
To
D6. Devara Mahender, S/o Narsaiah, Age: 28 years, Occ: Auto Driver,
D7. Girkala Venkataiah, S/o Balaiah, Age: 40 years, Occ: Mestri, both are R/o Lingampally village of Bachannapet mandal, Jangaon dist.
D11. Devara Yellamma, W/o Yellaiah, Age: 55 years, Occ: House-hold, R/o Ammapur village of Narmetta mandal, Jangaon dist.

NOTICE

Please take notice that the above named plaintiff has filed the above suit against you for perpetual injunction, the Hon'ble court issued summons/notices to your residential address, but the same has returned with the endorsement door locked, due to that the said summons/notices were returned and un served to you, the above suit is posted for your appearance in the above said court on 25-10-2024 by 10:30 a.m. in person or by an advocate. If you failed to attend to the said court on the said date, the matter will be heard and determined ex-parte.

(By the order of the Hon'ble court)

Sd- **D. HARIPRASAD YADAV** Advocate
Jangaon Town & Dist Cell No.98490 62129

జీవో నంబర్ 33ను రద్దు చేయాలి

పాలకుర్తి, సెప్టెంబర్16: తెలంగాణ వైద్య విద్యార్థులకు శాపంగా మారిన జీవో నంబర్ 33ను రద్దు చేయాలని భారత రాష్ట్ర సమితి వి ద్యార్థి విభాగం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పోశాల పవన్‌గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆయన మాట్లాడారు. తెలంగాణలో పుట్టిన వారు ఇతర రాష్ట్రాల్లో చదివితే కన్వీనర్ కోటా సీటు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు లబ్ధి చేకూరుతుందన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED HOSPITAL STAFF

jobs Apply Now!

★LAB TECHNICIANS-BOYS,
★PHARMACY BOYS (మందుల షాపు)
★OT BOYS కావలెను. సంప్ర : Guardian Hospital, Mulugu 'X' Road, Warangal. 12 to 2 PM.

NTW-0427

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKER BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

సోషల్ ఆడిట్ నిర్వహిస్తున్న శివకుమార్

ఈజీఎస్ పనులపై సోషల్ ఆడిట్

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 16 : ఉపాధిహామీ పథకంలో మండలంలో జరిగిన పనులపై సోమవారం సోషల్ ఆడిట్ నిర్వహించారు. స్టేషన్‌ఘన్‌పూర్‌తోపాటు చంద్రుతండా, తానేదార్‌పల్లి, సముద్రాలలో సామాజిక తనిఖీ చేపట్టారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోషల్ ఆడిట్‌కు డీఆర్పీ శివకుమార్ హాజరై ఎంపీడీవో విజయశ్రీ, ఈజీఎస్ ఏపీవో ప్రేమయ్య సమక్షంలో 1 ఏప్రిల్ 2023 నుంచి గత మార్చి 31 వరకు జరిగిన ఉపాధిహామీ పనులపై పరిశీలించారు. మస్టర్ల నిర్వహణ, పనుల కొలతల్లో, ఉపాధి హామీ కూలీల సంతకాల్లో తేడా ఉన్నట్లు గుర్తించామని శివకుమార్ తెలిపారు. ఈజీఎస్ పనులు పారదర్శకంగా చేపట్టాలని అన్నారు. ఈ నెల 18న మండల పరిషత్ కార్యాలయంలో ఓపెన్ సోషల్ ఆడిట్ ఉంటుందని ఎంపీడీవో విజయశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీ వో ప్రేమయ్య, పంచాయతీ కార్యదర్శులు చుక్క లింగయ్య, ఏదునూరి సత్యనారాయణ, ఏఈ కిరణ్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజ య్య, జూనియర్ అసిస్టెంట్లు మ ంజుల, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వెల్దండలో గణపతిని నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు

స్టేషన్‌ఘన్‌పూర్‌లో గణపతిని నిమజ్జనం చేస్తున్న భక్తులు

బచ్చన్నపేటలో నిమజ్జనానికి వెళ్తున్న గణనాథుడు

దేవరుప్పులలో కుంకుమార్చన నిర్వహిస్తున్న అర్చకుడు

గంగమ్మ ఒడికి గణనాథుడు

- జిల్లాలో కనులపండువగా గణపతి నవరాత్రి ఉత్సవాలు
- భక్తిశ్రద్ధలతో చెరువుల్లో వినాయక విగ్రహాల నిమజ్జనం

నర్మెట/బచ్చన్నపేట/రఘునాథపల్లి/లింగాలఘనపురం/దేవరుప్పుల/స్టేషన్‌ఘన్‌పూర్/పాలకుర్తి/జఫర్‌గఢ్/కొడకండ్ల/చిల్పూరు, సెప్టెంబర్ 16: వినాయక నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని నర్మెట మండలం వెల్దండలో గణేశ్ యూత్ ఆధ్వర్యంలో విద్యాశక్తి కార్యక్రమాలు నిర్వహించారు. మంది విద్యార్థులకు డ్రగ్స్ నియంత్రణపై అవగాహన కల్పించి, మట్టి గణపతుల ప్రాధాన్యంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులందించారు. వెల్దండ హైస్కూల్‌కు మూడు వాటర్ క్యాన్లకు అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు నీల వెంకటేశ్, కమిటీ సభ్యులు కల్యాణం మహేశ్, కొన్నె సంపత్, పుట్ట భిక్షపతి, కల్యాణం భాస్కర్, నీల హరీశ్, చేర్యాల మధు, పుట్ట ఉపేందర్, రాజు, రాజేశ్ పాల్గొన్నారు. అనంతరం గణపతి నిమజ్జనం కొనసాగించగా, ఎస్సై నైనాల నగేశ్ బందోబస్తు పర్యవేక్షించారు. బచ్చన్నపేట మండల కేంద్రంలోని శివభక్త మార్కండేయ స్వామి ఆలయంతోపాటు గ్రామాల్లోని వినాయక మండపాల వద్ద సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ కమిటీలు ఆలింపూర్ కుమ్మరివాడ, బొడ్రాయి వద్ద అన్నదానాలు నిర్వహించాయి. మార్కండేయస్వామి ఆలయంలో పూజారి గణపురం ఆనంద్ పూజలు చేసి గణపతిని నిమజ్జనానికి తరలించారు. రఘునాథపల్లి మండల కేంద్రంలోని వినాయక మండపాల వద్ద కుంకుమ, లక్ష గరకలతో భక్తులు పూజలు, అర్చనలు చేశారు. ఉత్సవ కమిటీలు అన్నదానం చేశాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు దుబ్బాక హరీశ్ గౌడ్, నాయకులు రంగు రాజు, మహేందర్, ఉమేశ్, హరీశ్, శ్రీకాంత్, లక్ష్మణ్, దినేష్, ఉదయ్, రాజేశ్, షాహిద్, అనిల్, యశ్వంత్, హర్షవర్ధన్ పాల్గొన్నారు. లింగాల ఘనపురం మండలంలోని గణనాథులను ఆయా గ్రామాల చెరువుల్లో నిమజ్జనం చేశారు. జనగామ పట్టణంలోని విగ్రహాలను నెల్లుట్ల చెరువుకు తరలించారు. నెల్లుట్ల చెరువు వద్ద రెండు క్రేన్లు, రెండు తెప్పలను, ఫైర్ ఇంజన్, అంబులెన్స్‌ను, ఆరు గురు గజ ఈతగాళ్లను, పాములు పట్టే ఇద్దరితో పాటు వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. తహసీల్దార్ వినయలత, ఎంపీడీవో జలేంధర్‌రెడ్డి, ఎంపీవో రఘురామకృష్ణ, సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై బండి శ్రావణ్‌కుమార్, ట్రాన్స్‌కో ఏఈ శంకరయ్య, పంచాయతీ కార్యదర్శులు రొండ్ల శ్రీనివాస్‌రెడ్డి, సీతారాం నాయక్, ప్రవీణ్ కుమార్ పర్యవేక్షించారు. దేవరుప్పుల బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో అర్చకుడు ఉప్పల రమేశ్‌శర్మ నేతృత్వంలో కుంకుమార్చన నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో గణపతికి పూజలు చేశారు. ఉత్సవ కమిటీ బాధ్యులు గోడిశాల మల్లేశ్,కారు పోతుల సందీప్‌గౌడ్, నిమ్మల యాదగిరి, కారు పోతుల సారంగపాణి, మారం జగదీశ్, చిట్టబోయిన రమేశ్ పాల్గొన్నారు. సింగరాజుపల్లిలో అల్లూరి సీతారామరాజు యూత్ ఆధ్వర్యంలో అన్నదానం చేశా రు. దేవరుప్పుల ఎస్సీ కాలనీలో జైభీమ్ యూత్ ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదానాన్ని ఎస్సై సృజన్‌కుమార్ ప్రారంభించారు. కొత్తవాడ యాదవ కమ్యూనిటీ హాల్ వద్ద వేల్పుల వరలక్ష్మి- చంద్రప్రకాశ్ దంపతులు అన్నదానం చేశారు. మరోవైపు దేవరుప్పుల లో గణపతి విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లను వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య, పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి పర్యవేక్షించారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లోని పుట్టలమ్మకుం ట వద్ద వినాయకుల నిమజ్జనం చేపట్టారు. భక్తులకు అసౌకర్యం లేకుండా ఆయా శాఖల అధికారులు ఏర్పాట్లు చేసినట్లు ఆర్డీవో డీఎస్.వెంకన్న తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల్లోనూ గణపతుల నిమజ్జనం కొనసాగింది. జఫర్‌గఢ్ మండలంలో డప్పుచప్పుళ్ల మధ్య గణపతులను ఉత్సవ కమిటీలు ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువుల్లో నిమజ్జనం చేశారు. కూనూ రు, ఉప్పుగల్లు, తమ్మడపల్లి(జీ), సాగ రం, తిడుగు, కోనాయిచలంలో వేడుకలు కొనసాగాయి. ఆర్ఐ విష్ణువర్ధన్, లైన్‌మెన్ కాల్ రాం, జఫర్‌గఢ్ జీపీ ఈవో రాజేశ్వర్ పాల్గొన్నారు. కొడకండ్ల మండలంలో నిమజ్జన ఏర్పాట్లను వర్ధన్నపేట ఏసీపీ అంబాల నర్సయ్య పరిశీలించారు. రామవరంలో చెరువును పరిశీలించి సూచనలు చేశా రు. ఆయన వెంట పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్సై ఉన్నారు. చిల్పూరు మండలం చిన్నపెండ్యాలలో ఆదర్శయూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. స్థానిక ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ నేతృత్వంలో అన్నదానం చేశారు. మాజీ సర్పంచ్ సమ్మయ్య, యూత్ సభ్యులు తాళ్లపల్లి ప్రవీణ్, రాజేందర్, రవి, ప్రసాద్, రవీందర్‌రెడ్డి, గణేశ్, సుధాకర్, భారత్, రమేశ్, రవీందర్, వెంకన్న, యాదగిరి, రమణ, సంపత్, ప్రశాంత్‌రెడ్డి, రాజు, నారాయణ, రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్, స్టేషన్‌ఘన్‌పూర్‌లో వినాయకులను నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు

రఘునాథపల్లిలో పూజలు చేస్తున్న భక్తులు

సింగరాజుపల్లిలో భక్తులకు అన్నదానం

చిన్నపెండ్యాలలో అన్నదానం చేస్తున్న ఎస్సై

నర్మెటలో గణపతిని ఊరేగిస్తున్న భక్తులు

గ్రంథాలయాన్ని పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

కూలిన శిథిలాలను పరిశీలిస్తున్న పోకల జమున

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 16 : స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. పాఠకులు చదువుకునే టేబుల్స్, బెంచీలపై విరిగిపడిన పైకప్పు శిథిలాలను చూసి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద సమయంలో అందరూ వినాయక మండపం వద్ద ఉండడంతో పెను ప్రమాదం తప్పిందని వారు వివరించారు. శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయం ప్రాంగణంలో నూతన లైబ్రరీని నిర్మించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు స్వయం గా ఎమ్మెల్యే పల్లా రాసిన లేఖను వారు విలేకరులకు అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జమున మాట్లాడు తూ 1963లో నిర్మించిన గ్రంథాలయ భవనం శిథిలావస్థలో ఉందన్నారు. కొత్తగా గ్రంథాలయం నిర్మించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్ రెడ్డి, కౌన్సిలర్లు పాక రమ, ముస్త్యాల దయాకర్, కోఆప్షన్ సభ్యుడు మసిఉర్ రెహమాన్, జూకంటి శ్రీశైలం, యూత్ ప్రెసిడెం ట్ సందీప్, కన్నారపు వంశీకృష్ణ పాల్గొన్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలి

బచ్చన్నపేట, సెప్టెంబర్ 16 : మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని సీపీఎం నాయకులు కోరారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా కేంద్రంలో మంగళవారం సీపీఎం నేతృత్వంలో బహిరంగ సభ జరుగుతుందని ఆ పార్టీ మండల కార్యదర్శి బెల్లం కొండ వెంకటేశ్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దీనికి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మం డల కమిటీ సభ్యులు మినలాపురం ఎల్లయ్య, నాయకులు సమ్మయ్య, బుచ్చిరెడ్డి, రాములు, సిద్ధిరాములు, వెంకటయ్య, లింగం, కనకయ్య పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్‌లో 'ప్రజాపాలన' వేడుకలు

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 16 : జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో మంగళవారం ఉదయం 10 గంటలకు 'ప్రజా పాలన' దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దీనికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరై జాతీయ జెండాను ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రసంగిస్తారని తెలిపారు. జాతీయ గీతాలాపన, సాంస్కృతిక కార్యక్రమాలతో ముగుస్తుందని వెల్లడించారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల : ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లక్ష్మీనారాయణ, తహసీల్దార్ హుస్సేన్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండల కార్యాలయాల వద్ద జెండావిష్కరణ ఉదయం 9.30 గంటలకు ఉంటుందని తెలిపారు. వారం రోజులు జరిగే ప్రజాపాలనలో కొత్త రేషన్ కార్డులు, హెల్త్ కార్డులులకు దరఖాస్తులు స్వీకరిస్తారని వారు పేర్కొన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి : సీపీఎం

అమరవీరుల స్తూపాన్ని ఆవిష్కరిస్తున్న అబ్బాస్

జనగామ రూరల్, సెప్టెంబర్16 : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్ పిలుపునిచ్చారు. మండలంలోని మరిగడిలో ఆదివారం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల స్తూపాన్ని ఆవిష్కరించిన అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. నాడు తెలంగాణ పల్లెల్లో భూస్వాములు వేలాది ఎకరాల భూములను ఆక్రమించి పేదలతో వెట్టిచాకిరీ చేయించారని తెలిపారు. భూమి కోసం, భుక్తి కోసం నాడు ఎందరో వీరులు నిర్వహించిన పోరాటం ఫలితంగా పేదలకు భూములు దక్కాయని తెలిపారు. సెప్టెంబర్17న తెలంగాణ విమోచన దినమని మతోన్మాద శక్తులు హడావిడి చేస్తున్నాయని విమర్శించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అమరుల స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, రైతుసంఘం రాష్ట్ర నాయకులు శోభన్, ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి కట్టా నర్సింహ, మండల కార్యదర్శి బోడ నరేందర్, నాయకులు సాంబరాజు యాదగిరి, ఉపేందర్, ప్రకాశ్, విజేందర్, గోపి, చందు నాయక్, మిట్యానాయక్, వెంకటమల్లయ్య, రాములు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్సై సృజన్‌కుమార్

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

దేవరుప్పుల, సెప్టెంబర్ 16: యువత డ్రగ్స్ మహమ్మారికి దూరంగా ఉండాలని ఎస్సై సృజన్‌కుమార్ అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో వాహనాలకు యాంటీడ్రగ్స్ స్టిక్కర్లను సోమవారం ఆయన అతికించి మాట్లాడారు. మత్తు పదార్థాలకు అలవాటుపడితే జీవితం నాశనం అవుతుందన్నారు. గ్రామాల్లో ఎవరైనా డ్రగ్స్ విక్రయించినా, సేవించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

కన్నవారిని కంటికి రెప్పలా చూసుకోవాలి

మణెమ్మకు ఫొటోను బహుకరిస్తున్న కళామండలి సభ్యులు

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 16 : కన్నవారు చనిపోయాక విందులు చేయడం కాదని, వారు జీవించి ఉన్నప్పుడే కడుపునిండా భోజనం పెట్టి కంటికి రెప్పలా చూసుకోవాలని బలగం సినిమా ఫేం కొమురయ్య(సుధాకర్‌రెడ్డి) అన్నారు. ఆదివారం రాత్రి మండలంలోని మీదికొండలో వేణుగోపాలస్వామి నాట్య కళా మండలి ఆధ్వర్యంలో రామాయణంలోని సీత ఘట్టంపై పౌరాణిక పద్య నాటకం ప్రదర్శించారు. ముఖ్యఅతిథులుగా కొమురయ్యతోపాటు బాహుబలి ఫేం రేవంత్ హాజరయ్యారు. సీనియర్ కళాకారుడు పొన్నం మొగిళిగౌడ్ మృతికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా కొమురయ్య (సుధాకర్‌రెడ్డి) మాట్లాడుతూ సినిమాలు, సెల్‌ఫోన్లు వచ్చాక పౌరాణిక నాటకాలను చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కన్నవారి రుణం తీర్చుకోవడం అంటే వారు మరణించాక కన్నీళ్లు పెట్టడం కాదని, బతికుండగా నాలుగు మెతుకులు పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలస్వామి నాట్య కళామండలి అధ్యక్షుడు అక్కనపల్లి రవీందర్, ప్రధాన కార్యదర్శి చెరుకు పాపయ్య, సభ్యులు సాతు సోమయ్య, మల్లం రవీందర్, తాళ్లపల్లి యాదగిరి, మధు, మాజీ సర్పంచ్‌లు నగరబోయిన శ్రీరాములు, పసుల రామరాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పనులు పూర్తి చేయాలి

పనులను పరిశీలిస్తున్న ఝాన్సీరెడ్డి

పాలకుర్తి,సెప్టెంబర్16: పాలకుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పనులను పక్షం రోజుల్లో పూర్తి చేయాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఆమె పరిశీలించి మాట్లాడారు. అనంతరం మండల కేంద్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎండీ నసీమా కుటుంబ సభ్యులను ఝాన్సీరెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల మృతి చెందినా ఆరూరి సోమయ్య కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. ఆమె వెంట కాంగ్రెస్ నియోజకవర్గ సమన్వకర్త హనుమాండ్ల తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరిగాని కుమార్‌స్వామి గౌడ్, నాయకులు నిరంజన్‌రెడ్డి, మం డల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, మాజీ సర్పంచ్‌లు వీరమనేని యాకాంతారావు, పోగు శ్రీనివాస్, కమ్మగాని ఆంజనేయులు గౌడ్, మాజీ ఎంపీపీలు కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, గడ్డం యాకసోమయ్య, మూల వెంకటేశ్వర్‌గౌడ్, పెనుగొండ రమేశ్, మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత, సేవాదళ్ నాయకుడు గుగ్గిళ్ల ఆదినారాయణ, జల గంకుమార్, నలమాస రమేశ్‌గౌడ్ ,చిలువేరు కృష్ణమూర్తి ,ఎండీ సలీమ్, బొమ్మగాని భాస్కర్, ఐలేశ్ ఉన్నారు.

రక్తదాన శిబిరంలో నిర్వాహకులు

హమ్ సాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 16 : మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా సోమవారం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో 'హమ్ సాత్ ఫౌండేషన్', టీఎస్ మీసా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. పలువురు యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో హమ్ సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మహ్మద్ యాకుబ్ పాషా, టీఎస్ మీసా జిల్లా అధ్యక్షుడు అంకుషావలి, కోశాధికారి అఫీజ్, స్టేట్ కోఆర్డినేటర్ తహిసిన్, ముస్తాయిద్దీన్, ఖలీల్ అహ్మ ద్, సయ్యద్ ఇంతియాజ్, మేరాజ్ ఉర్ రెహమాన్ పాల్గొన్నారు.

21న కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

రఘునాథపల్లి, సెప్టెంబర్ 16: హైదరాబాదులోని ట్యాంకుబండ్ పై ఈనెల 21న నిర్వహించే కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను జయప్రదం చేయాలని బీసీ రాజ్యాధికార సమితి జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి పిలుపునిచ్చారు సోమవారం ఆయన విలేక